న్యాల్‌కల్ మండలంలో కురిసిన వర్షం

న్యాల్‌కల్‌లో కురుస్తున్న వర్షం

న్యాల్‌కల్, మార్చి 21, ప్రభాతవార్త: కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడినప్రజలకు చిరు జల్లులు ఉపశమనం కల్గించింది. ఇళ్ల బయటకు వచ్చేందుకు జంకేలా ఎండలు మండుతుండటంతో ప్రజలు, వ్యాపారులు, వాహన చోదకులు చెమటలు తుడుసుకుంటూ అవస్థలు పడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఉన్నట్లుండి ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకోవడంతోమండలం చల్లబడటంతో పాటు మేఘాలు ఉరుముతూ, మెరుస్తూ వర్షం కురియడంతో ప్రజల మనసుల చల్లబడ్డాయి.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

వడదెబ్బ తగిలి ఉపాధి హామీ కూలీ మృతి

-ప్రభుత్వం ఆదుకోవాలని కూలీల విజ్ఞప్తి

నారాయణ ఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త:

నారాయణ ఖేడ్ మండలంలోని ర్యాకల్ గ్రామంలో శుక్రవారం వడదెబ్బ తగిలి ఉపాధి హామీ కూలీ మృతి చెందింది. గ్రామానికి చెందిన బోయిని లచ్చవ్వ (55) రోజు మాదిరిగా శుక్రవారం కూడా ఉపాధి హామీ పనిలో భాగంగా కాలువలో పూడిక పనులు నిర్వహిస్తుండగా స్పృహ తప్పి పడిపోగా హుటాహుటిన 108 వాహనంలో నారాయణ ఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి అప్పటికి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలి భర్త కూడ గత 6 నెలల క్రితం మరణించారు. ప్రభుత్వం నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆర్థిక సాయం చేయాలని తోటి ఉపాధి కూలీలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

పదవ తరగతి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్

పరీక్షలు బాగా రాయండి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం, మార్చి 21 ప్రభాతవార్త: శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు తొలిరోజు అంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను సమర్థవంతంగా రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవవారం జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 10,402 హాజరు కావాల్సి ఉండగా, 10,373 మంది హాజరయ్యారని, వివిధ కారణాల చేత 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

జిల్లా కలెక్టర్ మనుచౌదరి

కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త : భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకొవాలంటే చిన్నప్పటినుంచి శ్రద్ధగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆనంద నిలయం బాలసదనంలోని విద్యార్థులకు సూచించారు. గురువారం కొండపాక శివారులోని ఆనంద నిలయంను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆనంద నిలయంలోని వృద్ధులు ఉండే గదులను, పరిసరాలను, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. అనంద నిలయంలో వృద్ధులు పొందుతున్న సౌకర్యాలను వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. బాల సదనంలో చిన్నారులతో మాట్లాడారు. చిన్నప్పటి నుండే శ్రద్ధగా పట్టుదలతో చదివాలని సూచించారు. క్రమ శిక్షణతో వార్త పత్రికలను, పాఠ్యంశాలను చదవాలన్నారు. బాల సదనంలోని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కోసం ఒక కంప్యూటర్‌ను అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అనంద నిలయం నిర్వాహకులు రాజీవ్ రహదారి నుండి అనంద నిలయం వరకు రోడ్డు నిర్మాణం చేయించాలని కోరగా స్పందించిన కలెక్టర్ తాత్కాలిక గ్రావెల్ రోడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకొవాలని గజ్వేల్ పంచాయతీరాజ్ ఈఈ చిరంజీవిని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలిప్ కుమార్, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, అనంద నిలయం ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

10 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి

సంగారెడ్డిలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి పరితోష్ పంకజ్

సంగారెడ్డి టౌన్, మార్చి 21, ప్రభాతవార్త: సంగారెడ్డి పట్టణంలో కొనసాగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కరుణా హైస్కూల్, సాహితీ హై స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఎస్‌పి పరిశీలించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఎస్‌పి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్‌పి పరితోష్ పంకజ్ మాట్లాడుతూ 10 విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు జిల్లాలోని ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ 163 బిఎన్‌ఎస్‌ఎస్ యాక్ట్-2023 అమలులో ఉంటుందన్నారు. కేంద్రాల వద్ద ఎలాంటి అల్లర్లు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలని ముందస్తుగానే జిరాక్స్ సెంటర్ నిర్వాహకులకు పోలీసులు ఆదేశించారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు ఇన్విజిటేర్స్, ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంటలు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అలజడులు చోటు చేసుకున్నా 100కు లేదా సమీపంలోని పోలీసు ఠాణాకు సమాచారం అందించాలని ఎస్‌పి పరితోష్ పంకజ్ జిల్లా ప్రజలకు సూచించారు.

మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

-జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్

పాపన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త: తూకాలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన పాపన్నపేట, టేక్మాల్ మండలాల రేషన్ దుకాణా తూకం యంత్రాలను పరిశీలించారు. తూకం యాంత్రాలకు స్టాంపింగ్ వేశారు. మండలానికి చెందిన 30, టేక్మాల్ మండలానికి చెందిన 20 తూకం యాంత్రాలకు స్టాంపింగ్ చేసి నట్లు అధికారి సుధాకర్ పేర్కొన్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు శ్రీనివాస్, కిష్టయ్య, రాజ్‌కుమార్, మనోహర్, శంకరయ్య ఉన్నారు.

పాపన్నపేట లో తూకం మిషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్

జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో పదోతరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఉదయం 9.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష నిర్వహించారు.

పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. శుక్రవారం టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడంతో కలెక్టర్ జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య హైస్కూల్, ఎస్ఆర్‌కే డిజి హైస్కూల్, పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టెన్త్ పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, సెక్యూరిటీ, ఫర్నిచర్, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఎలాంటి మాస్‌కాపీయింగ్‌కు అవకాశం

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట విద్యా శాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి ఉన్నారు.

పరీక్ష కేంద్రాలను, బందోబస్తును పరిశీలించిన సిపి అనురాధ

జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను, బందోబస్తును సీపీ డాక్టర్ అనురాధ పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్ఆర్‌కే టెక్నో స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బందోస్తుపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని 79 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్ష పేపర్లను తీసుకొచ్చే సమయంలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరిగే సమయంలో పోలీసు అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆమె వెంట సీఐలు విద్యాసాగర్, ఉపేందర్ ఉన్నారు.

పోలీసుల సీజ్ చేసిన ఎర్ర రాయిని తలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ల దృశ్యం

ఎర్రరాయి తరలిస్తున్న వాహనాల సీజ్‌న

న్యాల్‌కల్, మార్చి 21, ప్రభాతవార్త: ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఎర్ర రాయిని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం...మండల పరిధిలోని హుసెళ్లి చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అటుగా ఎర్ర రాళ్లతో వస్తున్న లారీ (ఎపి 13టి 4188), ట్రాక్టర్ (కెఎ 38 టి 5174)ను తనిఖీ చేయగా ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఎర్రరాళ్లను తరలిస్తునన్నట్లు గుర్తించి వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీ..ఒకరికి తీవ్ర గాయాలు

ధ్వంసమైన కారు

కొల్చారం, మార్చి 21 ప్రభాతవార్త: ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై లోతు వాగు సమీపంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జేబీఎస్ నుండి మెదక్ వైపు వెళ్తున్న మెదక్ డిపోకు చెందిన పల్లె వెలుగు ఆర్టీసీ బస్సును, ఎదురుగా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్‌కు వెళ్తున్న కారును ఢీ కొనడంతో కారులో ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108 సహాయంతో పోలీసులు మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కౌడిపల్లి మండల పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన వ్యక్తి కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిగా పోలీసులు తెలిపారు. బలంగా గాయాలు తగిలాయని, సీరియస్‌గా ఉన్నట్లు వివరించారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు ప్రారంభం

రామచంద్రాపురం, మార్చి 21, ప్రభాతవార్త:

ఆయుష్మాన్ ఆరోగ్య సేవ లను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్ కేసిఆర్ నగర్ ఫేజ్-2 డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రసంగించారు. కానీలోని ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడమే లక్ష్యంగా కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్య మం దిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లావైద్యాధికారి గాయత్రి దేవి, మున్సిపల్ కమీషనర్ సంగారెడ్డి, డాక్టర్ మనోహర్, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్‌రెడ్డి, సుచరిత కొమురయ్య, చిట్టి ఉమేష్, శ్రీశైలం యాదవ్, నాయకులు దేవేందర్ యాద్, నరసింహ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

పోతరాజుల విన్యాసాల దృశ్యం

వైభవంగా ప్రారంభమైన గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు

కొల్చారం, మార్చి 21 ప్రభాతవవార్త: కోరిన భక్తులకు కొంగు బంగారమై మన అందరినీ పాలించే లోకమత గంగమ్మ తల్లి అని కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఊషయ్య, సంఘం సభ్యులు కర్రె నారాయణలు అన్నారు. శుక్రవారం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ జాతర ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగలా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాహకులు ఊషయ్య, కర్రె నారాయణల తెలిపారు. 21న మొదటి రోజు పోచమ్మ తల్లికి బోనాలు, రెండవ రోజు 22న గణపతి పూజ, స్వస్తివాచకం, అన్నదాన వితరణ, 23న జాతర ఉత్సవాలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు ఊషయ్య, కర్రె నారాయణలు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా యాళ్ల శ్రీనివాస్‌రెడ్డి

హుస్నాబాద్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త : హుస్నాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా యాళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం పట్టణంలో బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా నూతన అధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఉపాధ్యక్షులుగా బోయిని సురేష్,ప్రధాన కార్యదర్శిగా ఒగ్గోజు సదానందం, సహాయ కార్యదర్శిగా జేరిపోతుల రవిందర్, కోశాధికారిగా కొంకట శ్రీనివాస్, లైబ్రరీ కార్యదర్శిగా బానోతు శ్రీనివాస్‌నాయక్, స్పోర్ట్స్, లైబ్రరీ కార్యదర్శిగా చింతకింది భాస్కర్, సీనియర్ ఈసి మెంబర్లుగా ఏసుదాసు, కన్నోజు రామకృష్ణ, బాకం సంపత్‌కుమార్, జూనియర్ ఈసి మెంబర్లుగా దీకొండ ప్రవీణ్‌కుమార్, సబ్బని శ్రీదేవి, స్వాతి, మహిళా ప్రతినిధులుగా సంధ్యారాణి, మాధవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే నూతన కార్యవర్గానికి బార్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

పాపన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త: ఎండిన పంటలకు పరిహారం అందించాలని సిపిఎం మండల నాయకలు అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలలోని బాచారంలో వరి పంటలను అశోక్ పరిశీలించారు. ఈ సదర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటడంతో చేతిక వచ్చిన పంటలు ఎండుముఖం పడుతుండటంతో అన్నదాతలు పరిస్థితి ఆగమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి ఎండిన పంటలకు రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని అశోక్ డిమాండ్ చేశారు.

వాటర్‌ట్యాంక్‌పై నిరసన వ్యక్తం చేస్తున్న వ్యక్తి దృశ్యం

బిటీ రోడ్డు వేయవద్దని ట్యాంక్ ఎక్కి నిరసన

అక్కన్నపేట, మార్చి 21, ప్రభాతవార్త : మండలంలోని అంబనాయక్ తండాలో తన సొంత భూమి నుండి బీటీ రోడ్డు వేస్తున్నారని ఆ రోడ్డు పనులను నిలిపివేయాలని డిమాండ్‌చేస్తూ అదే గ్రామానికి చెందిన భూక్య చందర్ గ్రామంలోని వాటర్‌ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే అంబనాయక్‌తండాకు చెందిన చందర్ సొంత భూమి నుండి రోడ్డు వేస్తున్నారని పనులను అడ్డుకోగా రోడ్డు వేస్తున్న సూపర్‌వైజర్ తనతోపాటు భార్యను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని తనకు ఏం చేయాలో తోచక ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు.ట్యాంక్ ఎక్కిన తనను గ్రామస్థులు నచ్చజెప్పడంతో ట్యాంక్‌పై నుండి కిందికి దిగి ఆందోళన విరమించుకున్నట్లు వివరించారు.

నారాయణ ఖేడ్‌లో కురిసిన వర్షం

నారాయణ ఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త: ఎండలతో మండిపోతున్న జనం.. నీళ్లు లేక నివ్వెర పోతున్న పంటలు.. వేసవవి ఆరంభంలోనే భానుడి భగభగలకు తల్లడిల్లుతున్న తరుణంలో ఎట్టకేలకు తొలకరి వాన తొంగి చూడడంతో వేడి నుండి ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలో ఉరుములు, మెరుపులతో కూడిన గాలి వాన కురిసింది. గత కొన్ని రోజుల నుండి ఉదయం నుండి భానుడు ప్రతాపం చూపడంతో ప్రజలు తమ ఇళ్ల నుండి బయటికి రావాలంటే భయపడ్డారు. ఉన్నట్టుండి వానమ్మ కరుణించి ఒక్కసారిగా ఉరుములతో కూడిన వర్షం పడటంతో వాతావరణం ఒక్కసారి చల్లబడింది. దీంతో ప్రజలకు, రైతన్నలకు కాస్త ఉపశమనం లభించిందని చెప్పవచ్చు.

అదృశ్యమై అమ్మాయిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఎస్ఐ

అదృశ్యమైన అమ్మాయిని కుటుంబ సభ్యులకు అప్పగింత

పుల్‌కల్, మార్చి 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని లక్ష్మీసాగర్ గిరిజనతండాకు చెందిన లకావత్ స్వప్న ఆచూకికనుగొని శుక్రవాయం ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ కథనం ప్రకారం...లక్ష్మీసాగర్ ధౌర్యనాయక్‌తండాకు చెందిన లకావత్ శోభన్ పెద్ద కుమార్తె స్వప్న 2023 మార్చిలో వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం టేకులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుద్దవడక తండాకు చెందిన పాండుతో వివాహం జరిపించారు. ఇష్టం లేని పెళ్లి చేశారంటూ అదే సంవత్సరం మేనెలలో పుట్టింటికి వచ్చేసి అత్తారింటికి వెళ్లనని పేర్కొంది. దీంతో కుటుంబ సభ్యులు సంసారంలో చిన్న చిన్న తగాదాలు వస్తాయని, సర్దుకు పోవాలని నచ్చచెప్పినా పట్టించుకోకుండా అదే సంవత్సరం మే 12న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందన్నారు. అప్పట్లో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు నిర్వహించగా హైదరాబాద్ నారాయణగూడ పోలీసు ఠాణా పరిధిలోని వసతిగృహం లో ఉంటూ ప్రైవేటుగా పనిచేసుకుంటున్నట్లు గుర్తించి శుక్రవారం ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ నారాయణగూడ పోలీసులకు సమాచారం ఇచ్చి స్వప్నను పుల్‌కల్ ఠాణాకు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వర్గల్, మార్చి 21 (ప్రభాతవార్త): మద్యానికి బానిస అయిన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రమైన వర్గల్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వర్గల్ గ్రామానికి చెందిన కిస్టనోళ్ల నర్సింలు(58) అనే వ్యక్తికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉండగా 18 నెలల క్రితం రూ.10 లక్షల వరకు అప్పుచేసి కూతురు వివాహం చేశాడు. నాలుగు నెలల క్రితం తన కాలికి గాయం కావడంతో నర్సింలు ఏ పని చేయకుండా ఇంట్లోనే వుంటూ మద్యానికి బానిస అయ్యాడు. 20వ తేదీ గురువారం రాత్రి 9 గంటలకు అతని భార్య ఆండాలు రోజూ ఎందుకు తాగుతున్నావు, అప్పులు ఎలా తీర్చుదామని మందలించడంతో ఇంటి నుండి వెళ్ళిపోయాడు. 21వ తేదీ శుక్రవారం ఉదయం 6.30 గంటలకు నర్సింలు కౌలుకు తీసుకున్న పొలంలో ఉరివేసుకొని కనిపించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం మత్తులో వాహనానికి నిప్పు

టేక్మాల్, మార్చి 21, ప్రభాతవార్త: ఓ వ్యక్తి మద్యం సేవించిన మత్తులో వాహనానికి నిప్పు పెట్టిన సంఘటన మండల కేంద్రమైన టేక్మాల్‌లో చోటు చేసుకుంది. శుక్రవారం టేక్మాల్‌లోని దుర్గమ్మ, పోచమ్మల జాతర మహోత్సవాలకు వచ్చి పక్కనే ఉన్న మద్యం దుకాణంలో మద్యం సేవించి మత్తులో వాహనానికి నిప్పు పెట్టిన సంఘటన టేక్మాల్ మండలంలోని వైన్స్ ప్రాంగణంలో చోటుచేసుకుంది. మండలంలోని రంగన్నపల్లికి చెందిన ఇటీగారి రమేష్ అనే వ్యక్తి మద్యం మత్తులో తన ద్విచక్ర వాహనం ఎక్సెల్‌కు నిప్పు పెట్టాడు. గమనించిన స్థానికులు వాహనాన్ని జనసంచారం లేని ప్రాంతానికి తీసుకెళ్లి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనతో అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు.

దగ్ధమవుతున్న వాహనం

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

నారాయణ ఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త:

పట్టణంతో పాటు నిజాంపేట్‌లో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నారాయణఖేడ్‌లో 9 పరీక్షసెంటర్లు ఉండగా అందులో ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాగా, మూడు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు పరీక్షలు వ్రాశారు.నిజాంపేట్‌లో 1, చప్టాకె పాఠశాల మరో సెంటర్‌లో విద్యార్థుల పరీక్ష రాశారు. నారాయణ ఖేడ్ మండలంలో 1526 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 1524 మంది హాజరైనట్లు మండల విద్యాధికారి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్స్, స్మార్ట్‌వాచ్, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షకేంద్రాల్లోకి తీసుకెళ్ల కుండా అధికారులు తనిఖీలు నిర్వహించారు.

పుల్‌కల్ మండలంలో...

పుల్‌కల్, మార్చి 21, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలో శుక్రవారం 10వ తరగతి వార్షికపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పుల్‌కల్,చౌటకూరు మండలాల్లో రెండేసి చొప్పున నాలగు పరీక్ష కేంద్రాల్లో 736 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.10వ తరగతిలో విద్యను అందుకున్న విద్యార్థులందరూ పరీక్షలకు హాజరైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయాపరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఉదయం9.30 గంటలకు ప్రారంభమైన పరీ క్షలు మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగాయి.

అందోలులో...

జోగిపేట, మార్చి 21, ప్రభాతవార్త: అందోలు మండలంలో పదో తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా కొనసాగాయి. మండలంలో మొత్తం బాలికల గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, జోగిపేటలో డాన్‌బాస్కో స్కూల్, ఎస్ఆర్ఎం కళాశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, నేరెడిగుటం ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షాకేంద్రాలు ఏర్పాటుచేశారు. అయితే విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ముందస్తుగానే తగిన ఏర్పాట్లు చేశారు. కాగా, శుక్రవారం అందోలులోని జిల్లా పరిషత్ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆర్డీవో పాండు తనిఖీ చేశారు. విద్యార్థులకు పరీక్షా సమయంలో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. అయితే మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులెవరూకూడా గైర్హాజరు కాలేదు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, మార్చి 21, ప్రభాతవార్త: పట్టణంలో మొదటి రోజు జరిగిన పదవ తరగతి తెలుగు సబ్జెక్ట్‌పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నర్సాపూర్ పట్టణంలోని ఆరు పరీక్ష కేంద్రాల్లో 903 విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా కేవలం

ధర్మపరిరక్షణకు అహల్యాదేవి కృషి స్ఫూర్తిదాయకం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విశ్వమాంగళ్య సభ జాతీయ సహ సంఘటన కార్యదర్శి గాయత్రి లోమ్టే

ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:
ధర్మపరిరక్షణకు, జ్యోతిర్లింగాల పునర్నిర్మాణం, ఆలయాల అభివృద్ధికి అహల్యాదేవవి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తి దాయకమని విశ్వమాంగళ్య సభ జాతీయ సహ సంఘటనా కార్యదర్శి గాయత్రి లోమ్టే అన్నారు. శుక్రవారం నగరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ బాగ్‌లింగంపల్లి లోని ఆర్‌టీసీ కళ్యాణ మండపంలో రాష్ట్ర సమర్ధ-దేవి అహల్యకీ పుణ్యగాధ పేరుతో నాటిక ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదున్నరకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనకు పారిశ్రామికవేత్త భగవత్‌జీ మహేష్ బల్వ్వా, సంస్థ జాతీయ ఉపాధ్యక్షురాలు నళిని హాజరై తదితరులు హాజరవుతారని అన్నారు. నాగపూర్‌కు చెందిన 45 మంది కళాకారుల బృందం ఈ నాటికను ప్రదర్శించనున్నారని, దేశంలోని 51 ప్రాంతాల్లో ప్రదర్శించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రదర్శన ఇప్పటికే 21 ప్రాంతాలలో పూర్తి చేశారని పేర్కొన్నారు. ఏక్ శ్యామ్-దేశ్‌కే నామ్ ట్యాగ్ లైన్‌తో నిర్వహించనున్న నాటిక ప్రదర్శనకు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర అధ్యక్షురాలు బి.శృతి, కార్యదర్శి డాక్టర్ పి.ఆశాజ్యోతి, సమన్వయకర్త డాక్టర్ పూనమ్ నోములవార్ పాల్గొన్నారు.

వెంగళరావు నగర్‌లోని ఆలయాలలో హుండీ లెక్కింపు

జిటియస్ కాలనీ శ్రీ వీరాజంనేయ భవాని శంకర అయ్యప్పస్వామి సాయిబాబా దేవస్థానంలో హుండీ లెక్కిస్తున్న భక్తులు.

యూసుఫ్‌గూడ, మార్చి 21, ప్రభాతవార్త :
వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జిటియస్ కాలనీలో శ్రీ వీరాజంనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలలకు గాను రూ.2,29,364లు లెక్కించారు. ఆలయంలో అన్ని పండుగలను దేదివ్యమానంగా నిర్వహిస్తూ ఆలయ అర్చకులకు ఉద్యోగులకు నూతన ఆలయ ఈవో గా పదవి చేపట్టినప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి తగిన విధంగా కృషి చేయడం జరుగుతుందని డాక్టర్ గుమ్మడిదల సుధాకర్ పేర్కొన్నారు. అదేవిధంగా వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో కూడా శుక్రవారం హుండి లెక్కింపు నిర్వహించారు. 19 సెప్టెంబర్ 2024 నుంచి 21 మార్చి 2025వరకు గాను హుండీను లెక్కించగా రూ.1,91,029లుగా లెక్కించారు.

యూనియన్ పరిచయ సమావేశం

కార్మికులతో మాట్లాడుతున్న శ్రీశైలం గౌడ్

నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం రాజబాబు, జెజిఎం షాహిన్, ఎచ్ ఆర్ కార్తీక్ తో శుక్రవారం జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో యూనియన్ లీడర్, ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ లీడర్స్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం యూనియన్ లీడర్స్ కార్మికులతో కలిసి ఎచ్ఎంటి కంపెనీని పర్యవేక్షించి.. కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్స్, కార్మికులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి, కార్మికుల సమస్యలు త్వరితగతిన పరిష్కారించడానికి హామీ ఇచ్చారని అన్నారు. రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడ చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్, రతన్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీ నరసింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి : కమిషనర్

నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త
ఈ ఆర్థిక సంవత్సరం 31మార్చి 2025 నాటితో ముగుస్తున్నందున తక్షణమే ఆస్తి పన్ను, ట్రేడ్ లైసన్స్ పన్నులు చెల్లించి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని ఇంటి యజమాను దారులకు, వ్యాపారస్తులకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ సూచించారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించకపోతే ముందస్తు సమాచారం లేకుండా మీ యొక్క ఆస్తులను మున్సిపల్ చట్టం 2019 రెవెన్యూ రికవరి చట్టం 1964 ప్రకారం జప్తు చేయబడుతుందని తెలిపారు.

వాజ్‌పేయి సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సమావేశంలో మాట్లాడుతున్న లంకల దీపక్‌రెడ్డి, చిత్రంలో డాక్టర్ గౌతంరావు తదితరులు

హైదరాబాద్, మార్చి 21 ప్రభాతవార్త
సంకీర్ణ ప్రభుత్వాలను సమర్థవంతంగా నడిపించిన మహనీయుడు అటల్ బీహార్ వాజ్‌పేయి అని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు డా. ఎన్.గౌతమ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ నగర కార్యాలయంలో అటల్ జీ శత జయంతి ఉత్సవాలకు సంబంధించి జరిగిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. లంకల దీపక్ రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయి దేశ ప్రధానమంత్రిగా విశిష్టమైన సేవలను అందించారని ఆయన కొనియాడారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ వాజ్‌పేయి దేశం కోసం చేసిన సేవలను ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ప్రేమ్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ దేశం ఇవాళ అభివృద్ధి పథంలో నడవడం వెనక వాజ్‌పేయి కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నేతలు కృష్ణ గౌడ్, సందీప్ సాయి, బంగారు ప్రశాంత్, రాహుల్ చంద్ర, నంద కిషోర్, శ్రవణ్ కుమార్, రాఘవ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో "హే దమ్" ఆధునిక వీధి నాటిక..

నిజాంపేట్, మార్చి 21, ప్రభాతవార్త
హైదరాబాద్ రంగస్థల కళల శాఖ ద్వితీయ సంవత్సరం ప్రాయోగిక పరీక్షలో భాగంగా రంగస్థల కళల శాఖ విద్యార్థులచే "హే దమ్" ఆధునిక వీధి నాటిక తెలుగు విశ్వవిద్యాలయం బాచుపల్లి పరిపాలనా భవన ప్రాంగణంలో శుక్రవారం ప్రదర్శించబడినది. ఈ కార్యక్రమంలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఉపాధ్యక్షులు, ఆచార్య కోట్ల హనుమంతరావు రిజిస్ట్రార్, డాక్టర్ బిహెచ్ పద్మప్రియ శాఖాధిపతి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం బోధన బోధనేతర సిబ్బంది, పరిపాలన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. "హే దమ్" నాటిక రచన ఎస్ఎం బాష, దర్శకత్వం డాక్టర్ ఆచార్య కోట్ల హనుమంతరావు, సంగీత సహకారం గంగాధర్, అనిల్. దర్శకత్వ పర్యవేక్షణ డాక్టర్ రాజు అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉపాధ్యక్షులు వెలిదండ నిత్యానంద రావు ఈ నాటికను ప్రశంసిస్తూ ఇందులో కళాకారులు బాగా చేశారని ఈ నాటిక ప్రధాన ఇతివృత్తం నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలై, ఎలా తన జీవితాల్ని పతనం చేసుకుంటున్నారో చాలా చక్కగా తెలియచేసిందని ప్రశంసించారు. రచన

"హే దమ్" ఆధునిక వీధి నాటికలో పాల్గొన్న విద్యార్థులు

దర్శకత్వం నిర్వహణ చాలా బాగుందని తెలియచేసారు. రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమాతరావు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ నాటిక ఇతివృత్తం విద్యార్థులకు ప్రేరణ కావాలని, డ్రగ్స్ రహిత తెలంగాణా రాష్ట్రం అవ్వాలని అందుకు విద్యార్థులంతా ఈ నాటికను ప్రేరణగా తీసుకోని సమాజంలో తమ వంతు కృషి చేస్తూ యువత ఈ మహమ్మారి వలలో పడకుండా చూడాలని సూచించారు.

విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యం కలిగించే కోర్సులు చాలా అవసరం : కృష్ణప్రదీప్, డాక్టర్ ప్రభు

చిక్కడపల్లి, మార్చి 21 ప్రభాతవార్త: విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యం కలిగించడంతో పాటు స్కిల్స్‌ను అభివృద్ధి జరగాలంటే కొత్త కోర్సు వైపు దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని వివేకానంద విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కెపి ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్‌తో వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా. కె .ప్రభు అధ్యక్షతన వివిధ కోర్సులలో పరస్పర సహకారానికి ఒప్పందం కుదిరింది. ఐక్యఏసీ మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాలు సంయుక్తంగా సమన్వయంతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఎస్‌సిఈఆర్‌టి ఫౌండేషన్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కరెంట్ అఫైర్స్, సాఫ్ట్ స్కిల్స్ డెవలప్ మెంట్ కోర్సులలో విద్యార్థులకు తర్ఫీదును ఇవ్వనున్నారు. ఈ కోర్సులలో విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాన్ని కలిగించడం, స్కిల్స్ ను అభివృద్ధి పరచడం, విద్యా ,పారిశ్రామిక వేత్తలతో కలిసి శిక్షణను ఇప్పించడం లక్ష్యాలుగా నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.కె.ప్రభు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కోర్సును అభ్యసించడం ద్వారా అదనపు నైపుణ్యాలతో పాటు సర్టిఫికెట్ ను పొందుతారని,

కోర్సులలో పరస్పర సహకారానికి ఒప్పందం కుదుర్చుకుంటున్న కృష్ణప్రదీప్, డాక్టర్ కె.ప్రభు తదితరులు

విద్యార్థులు ఈ కోర్సును సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కెపి ట్వెంటిఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్, చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానాచార్యులు డా. వెంకట రమణ, ఐక్యఏసీ కోఆర్డినేటర్ మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగాధిపతి డా. పి. పద్మజ, వైస్ ప్రిన్సిపల్ డా. ఆర్.లావణ్య అధ్యాపకులు ఏ. తిరుపతి, డా.జగన్ తదితరులు పాల్గొన్నారు.

అదరగొట్టిన బంకర్ బస్టర్ టీం

గెలుపొందిన బంకర్‌బస్టర్ టీం

హైదరాబాద్, మార్చి 21,ప్రభాతవార్త:
గచ్చిబౌలి బౌల్డర్ హిల్స్ వేదికగా జరుగుతున్న ఆరో రియాల్టీ టీనైన్ గోల్ఫ్ టోర్నీలో బంకర్ బస్టర్స్ టీమ్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. శుక్రవారం జరిగిన రెండో రౌండ్ పోటీలో బంకర్ బస్టర్స్ 3.50.5 తేడాతో ఐరా లయన్స్ పై ఘన విజయం సాధించింది. బంకర్ బస్టర్స్ తరఫున సింగిల్స్‌లో రాజు, ప్రీతమ్ కుమార్ మెరుగైన ఆటతీరుతో కీలక పాయింట్లు ఖాతాలో వేసుకున్నారు. డబుల్స్‌లో మంగర్, శైలేంద్ర జోడీ ఆకట్టుకుంది. రెండు రౌండ్లు ముగిసే సరికి బస్టర్స్ టీమ్ 5.5 పాయింట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నది. మిగతా మ్యాచ్‌ల్లో టూటో రూట్(3), నోవాటెల్(1), కైన్‌డైరీ(2), ఫెయిర్‌వే ఫాల్కన్స్(3), గోల్కొండ గోల్ఫర్స్(2), బాష్‌ఆన్(1), లవిస్టా క్రూసేడర్స్(1.5) రాణించి టోర్నీలో ముందంజ వేశాయి.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం..

జగద్గిరిగుట్ట, మార్చి 19, ప్రభాతవార్త
జగద్గిరిగుట్ట ఉషోదయ కాలనీ దగ్గర ఓ గుర్తు తెలియని మృతదేహం అభ్యమైన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉషోదయ కాలనీ దగ్గర సుమారు 50 నుండి 55 సంవత్సరాలు వయసుగల గుర్తు తెలియని వ్యక్తి స్పృహ కోల్పోయి పడి ఉన్నాడని సమాచారం రావడంతో, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అతన్ని పరీక్షించగా అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. ఆ వ్యక్తి గురించి చుట్టు ప్రక్కల విచారించిన ఎలాంటి ఆచూకి దొరకలేదు. ఆ వ్యక్తికి వడదెబ్బ తగిలి చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. చనిపోయిన వ్యక్తి తెలుపు, బ్లూ, పింక్ చెక్స్ గల షర్ట్, నల్ల ఫ్యాంట్ దుస్తులు, గ్రీన్ కలర్ టవల్ ధరించినట్లు తెలిపారు. మృతదేహాన్ని స్వాదీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని మహిళ మృతి

సికింద్రాబాద్, మార్చి 21 ప్రభాతవార్తః
గాంధీ ఆస్పత్రి ప్రాంగణంలో సృహతప్పి పడి ఉన్న గుర్తు తెలియని మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 17న మధ్యాహ్నం అత్యవసర విభాగం వద్ద గుర్తు తెలియని 50 మహిళ సృహతప్పి పడి ఉండగా సిబ్బంది వెంటనే గాంధీ ఆస్పత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు పసుపురంగు నైటీ, నీలిరంగు జాకెట్ ధరించి ఉంది. మృతురాలికి సంబంధించిన వారు ఎవరైనా ఉంటే చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుల రిమాండ్

అల్వాల్, మార్చి 21 ప్రభాతవార్తః మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడ్డ ఇంద్దరు నిందితులను అల్వాల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడకు చెందిన ఆకుల సాత్విక్ (26), కాప్రాకు చెందిన కే. మోహన్ చందు (28), ప్రైవేట్ ఉద్యోగులు. వీరిద్దరూ కలిసి 5నెలల కిందట 9వ తరగతి చదువుతున్న మచ్చ బొల్లారంకు చెందిన మైనర్ బాలికలు ఇద్దరిని ఇన్స్టాగ్రామ్‌లో పరిచయం చేసుకున్నారు. మూడు రోజుల క్రితం కుషాయిగూడలోని హోటల్‌కు తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. మైనర్ బాలికల తల్లిదండ్రులు అల్వాల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు

సికింద్రాబాద్ ఎంజి రోడ్డులో ఉన్న పార్సివారి ఫైర్ టెంపుల్‌లో ప్రార్థనలు చేసి నూతన సంవత్సర వేడుకలు జరుగుకుంటున్న పార్సీలు

అక్రమ రవాణా వల్లనే ఆర్టీసికి రూ.1000 కోట్లు నష్టం

-సిపిఐ నేత వి.ఎస్.బోస్ ఆరోపణ

సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విచ్చల విడిగా అక్రమ రవాణా కొనసాగడం వల్ల ఆర్టీసీకి సుమారు 1000 కోట్లు నష్టం వస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వ ట్యాక్స్ ఆదాయానికి గండిపడుతున్నదని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. ఇంత నష్టం జరుగుతున్న అటు ఆర్టీఏ అధికారులు గాని, ఇటు ఆర్టీసీ అధికారులకు ఏలాంటి పట్టింపులు లేవని ఆరోపించారు. గతంలో ఆర్టీయేలో తగిన సిబ్బంది లేదనే సాకుతో కాలయాపన చేస్తూ వచ్చిందని, కాని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీఎకు కాల్సినంత సిబ్బందిని అందించినప్పటికి అక్రమ రవాణాలో ఏలాంటి తగ్గుదల లేదన్నారు. దీనికి ప్రదాన కారణం అక్రమ రవాణా వెనుక ఉన్న రాజకీయ వ్యవస్థకు ఆర్టీఎ అధికారులు లోంగిపోవడం ఒక కారణం అయితే మరొక కారణం ఆర్టీఎలో పేరుకు పోయిన అవినీతి అని తెలుస్తున్నదన్నారు. అక్రమ రవాణాను అరికట్టడంలో ఆర్టీయే అధికారులపై వత్తిడీ తీసుకు రావడంలో ఆర్టీసీ యాజమాన్యం పూర్తిగా విఫలం చెందిందని ఆయన ఆరోపించారు. ఆర్టీసీ ఎండి పనివిధానం అమలు చేయడంలో కింది స్థాయి అధికారులకు వదిలిపెట్టి తనకున్న గత ప్రాబల్యాన్నిన ఉపయోగించి ఆర్టీఎ అధికారులపై వత్తిడీ తీసుకువచ్చి అక్రమ రవాణాను ఆపి ఆర్టీసీకి 1000 కోట్లు లాభం వచ్చేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

మహిళా నిరుద్యోగులకు ఉచితంగా ఫోటోగ్రఫీలో శిక్షణ

సైఫాబాద్, మార్చి 21 ప్రభాతవార్త: మహిళా నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సాలార్ జంగ్ మ్యూజియం, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సిగ్మా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు ఫోటో గ్రఫీ డిప్లోమో కోర్సు నిర్వహిస్తున్నామని అకాడమీ ఛైర్మన్ ఎం.సి,శేఖర్ తెలిపారు. ఆరు నెలలపాటు హైదరాబాద్ నగరంలో నిర్వహించే ఈ కోర్సును పూర్తి చేసిన తరువాత ఉపాధి పొందవచ్చునని, ఏప్రిల్ 25వ తేదీ నుంచి శిక్షణా తరగతలు ప్రారంభమవుతాయని, అసక్తిగల వారు 7095692175 సెల్‌నెంబరుకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు.

ముగ్గురు గంజాయి విక్రయదారుల అరెస్టు

- 1280.గ్రాముల గంజాయి స్వాధీనం

నార్సింగి, మార్చి 21 ప్రభాతవార్త : ఎండు గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 1280.గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన గురజాల వరుణ్ కుమార్(20), స్విగ్గి డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. హైదర్షాకోట్ మాధవీనగర్ ప్రాంతానికి చెందిన బేగరి శ్రీకాంత్(30) ర్యాపిడో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అలాగే హైదరాబాద్ ఎన్ఆర్.నగర్ మధురానగర్ ప్రాంతానికి చెందిన సింగారం జయంత్ కుమార్(25) డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. మహారాష్ట్రకు చెందిన వసీం నలుగురు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి గంజాయిని తెచ్చి హైదరాబాద్ నగర శివారుల్లో ఉంటున్న కస్టమర్లకు ఇళ్ల వద్దకు వెళ్లి సరఫరా చేస్తున్నారు. విశ్వసనీయంగా సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు శుక్రవారం మాటువేసి పుప్పాలగూడ వద్ద ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద 1280.గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. మహారాష్ట్రకు చెందిన వసీం పరారీలో ఉన్నాడు. వరుణ్, శ్రీకాంత్, జయంత్ ముగ్గురిపై ఎన్‌డిపిఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

పసిపాపను కాల్చిన ఘటనలో మైనర్ అరెస్ట్

వివరాలు వెల్లడించిన దోమలగూడ పోలీసులు

ముషీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త: ఈనెల 16వ తేదీ సంచలనం రేపిన పసిపాప కాల్చివేత ఘటనలో మైనర్ బాలుడిని దోమలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల ఎన్టీఆర్ స్టేడియంలో చెత్త కుప్పలో గుర్తుతెలియని వ్యక్తులు పసిపాపను కాల్చివేసిన సంగతి తెలిసినదే. దీనిపై దర్యాప్తు ప్రారంభించిన దోమలగూడ పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కవాడిగూడలోని ఒక బస్తీలో నివసించే ఒక మైనర్ బాలిక, నల్గొండ జిల్లాకు చెందిన మైనర్ బాలుడు ప్రేమించుకోవటంతో కలసి తిరుగుతూ ఉండేవారు. ఈ క్రమంలో బాలిక గర్భం దాల్చటంతో ఇంట్లో వారికి కూడా తెలియచేయలేదు. నెలలు నిండక ముందే బాలికకు డెలివరీ కావటంతో పుట్టకతోనే పాప చనిపోయింది. చనిపోయిన పాపను మైనర్ బాలిక ఒక సంచీలో పెట్టుకుని ఎన్టీఆర్ స్టేడియంలోని చెత్త కుప్పల మధ్య కిరోసిన్ పోసి తగులబెట్టి వెళ్లిపోవటంతో స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బాలికను గర్భవతిని చేసిన మైనర్ బాలుడిపై పోక్సో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని, బాలుడు మైనర్ అయినందున జువెనైల్ హోంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చెంగిచెర్లలో అనుమతులు లేని ఆసుపత్రులపై దాడులు

-నకిలీ వైద్యులపై కేసు నమోదు
-మందులు సీజ్ చేసిన అధికారులు

ఉప్పల్, మార్చి 21 ప్రభాతవార్త : ఘట్‌కేసర్ మండలం, చెంగిచెర్లలోని పలు ప్రైవేటు ఆసుపత్రులలో శుక్రవారం తెలంగాణ మెడికల్ బోర్డు అధికారులు తనిఖీలు చేపట్టారు. చెంగిచెర్లలోని ప్యూటర్ వెల్ విషర్స్ ఆసుపత్రిలో అర్హత లేని వైద్యులతో చిక్సిత్సలు చేస్తున్నారని అధికారులు గుర్తించారు. పిజి విద్య చేస్తున్న వైద్యులు ఆసుపత్రిలో చికిత్సలు చేస్తున్నారని మెడికల్ బోర్డు అధికారులు డా.వి.నరేష్‌కుమార్, డా.కె.రవికుమార్, కోఆప్ట్ సభ్యులు డా.రఘు, డా.రాజీవ్‌లు తెలిపారు. ఎంబిబిఎస్ ప్రాక్టీస్ చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్‌పై విచారణ చేసినట్లు తెలిపారు. ఇద్దరు రిజిస్టర్ వైద్యులకు నోటీసులు జారీ చేయడంతోపాటు, మరో ఇద్దరు ఆర్ఎంపిలపై కేసులు నమోదు చేసినట్లు తెలంగాణ మెడికల్ బోర్డు అధికారుల చైర్మన్ డా.కె.మహేష్‌కుమార్ ఆదేశాల మేరకు అకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. చెంగిచెర్ల ప్యూటర్ వెల్ విషర్స్ ఆసుపత్రిలో గత కొన్ని నెలలుగా పార్మసీ చదవిన ఎ.రమేష్ వైద్యులు లేకుండా తనకు తాను వైద్యుడిగా చలామణి అవుతున్నారని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు డా.వి.నరేష్‌కుమార్, డా.కె.రవికుమార్, కోఆప్ట్ సభ్యులు డా.రఘు, డా.రాజీవ్‌లు తనిఖీలలో పాల్గొన్నారని తెలిపారు. సదరు ఆసుపత్రి పరిశీలించగా గత జూన్ 2023లో మేడ్చల్ జిల్లా వైద్యాధికారి నుంచి డా.గౌతమి అనుమతి తీసుకున్నారని, కొన్ని రోజులు పనిచేసి

చెంగిచర్లలో ప్యూటర్ వెల్ విషర్స్ ఆసుపత్రిలో తనిఖీలు చేస్తున్న తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు దృశ్యం.

తర్వాత నిమ్స్‌లో ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లినట్లు తెలిపారు. సదరు వైద్యురాలు వెళ్లిపోయిన తర్వాత ఎ.రమేష్ అనే వ్యక్తి స్వయంగా వైద్యం చేస్తున్నాడని తెలిపారు. అతనికి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. రమేష్‌పై కేసు నమోదు చేశామని, గతంలో తీసుకున్న అనుమతి రద్దు చేయనందుకు డా.గౌతమికి సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అదే ప్రాంతంలో ఎస్ఎల్ఎన్ఎస్ ప్రథమ చికిత్స కేంద్రం మేనేజర్ గణపతి సాయిబాబు అనధికారిక ల్యాబ్ పరీక్షలతోపాటు, యాంటిబయాటిక్,స్టెరాయిడ్ ఇంజెక్షన్లు కలిగి ఉన్నాడని, అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చెంగిచెర్ల గ్రామ పంచాయితీ మ ఉందు ఉన్న పల్స్ హెల్త్ క్లీనిక్ డా.జి.అనిల్‌కుమార్ జనరల్ పిజిషియన్ అని చెబుతున్నారని, అతనికి ఎటువంటి అనుమతులు లేవని వారు తెలిపారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం

వివేకానంద నగర్ కాలనీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్.

యూసుఫ్‌గూడ, మార్చి 21, ప్రభాతవార్త :
అసెంబ్లీలో బీసిలకు 42శాతం రిజర్వేషన్‌లు ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లులు ఏకగ్రీవంగా ఆమెదం పొందడంతో కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చందర్

సిద్దిపేట అర్బన్, మార్చి 21,ప్రభాతవార్త : కాంగ్రెస్ 15 నెలల పాలనలో సాగు, తాగు నీరు ఇవ్వకుండా అటు రైతులను ఇటు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. గోదావరి కన్నీటి గోస పేరుతో 5 రోజులుగా కోరుకంటి చందర్ మహాపాదయాత్ర చేపట్టారు. ఈ మహా పాదయాత్ర గురువారం రాత్రి సిద్దిపేటకు చేరుకుంది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో చేతగానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. కెసిఆర్‌కు మంచి పేరు రాకుండా ప్రాజెక్టులను ఎండబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గోదావరి నది 365 రోజులు సజీవంగా ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత మూలంగా గోదావరి నది ఎండిపోయిందన్నారు. ఎండిపోయిన గోదావరి నుంచి 180 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం జరిగిందని వెంటనే ప్రభుత్వం కళ్లు తెరవాలన్నారు. గోదావరి జలాలను అందించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఆమరణ నిరాహార దీక్ష చేపడతామన్నారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు

మాట్లాడుతున్న అత్తు

సిద్దిపేట అర్బన్, మార్చి 21,ప్రభాతవార్త : ముస్లింల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. సిద్దిపేట తంజీమ్ ముస్లింల అభివృద్ధి కోసం ఉంటే బిఆర్ఎస్ నాయకులు స్వార్థం కోసం వినియోగించుకుంటున్నారని మండిపడ్డారు. పార్టీలతో సంబంధం లేకుండా పేద ముస్లింలకు రంజాన్ గిఫ్టులు అందిస్తే బిఆర్ఎస్ నాయకులు తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రంజాన్ తోఫాలను అందించేందుకు కృషి చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ,సహకరించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు వహాబ్, గయాజుద్దీన్, అజ్మత్, రషాద్, సలీం,అజ్మాత్ అలీ, జావేద్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన కుర్మ సంఘం నాయకులు

తహసీల్దార్ హరికిరణ్‌ను సన్మానిస్తున్న కురుమ సంఘం నేతలు

చిన్నకోడూరు, మార్చి 21,ప్రభాతవార్త : కుర్మ సంఘం మండల అధ్యక్షుడు అక్కి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కమిటీ సభ్యులతో కలిసి నూతనంగా వచ్చిన తహసీల్దార్ హరికిరణ్‌ను శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శి రవి,సభ్యులు లచ్చయ్య,పర్శరాములు, మల్లేశం, అజయ్, మల్లయ్య, రాహుల్, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి జాతర మహోత్సవం

గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, మార్చి 21,ప్రభాతవార్త : మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతర మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్‌యాదవ్, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్‌లు గంగమ్మ తల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సందబోయిన పర్శరాము, పొన్నాల రాజేష్, పాకాల భూపతిరెడ్డి, కొమ్ము ప్రశాంత్, ఉడుత ప్రశాంత్, ఉడుత జయంత్, మాసం శేషు, ఉడుత వేణు, ఉడుత నాగరాజు పాల్గొన్నారు.

పాదయాత్రకు అపూర్వ స్పందన

గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ నుండి గురువారం ప్రారంభించిన కాంగ్రెస్ పోరుబాట పాదయాత్రకు అపూర్వ స్పందన లభిస్తుందని పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పాదయాత్ర కొడకండ్ల గ్రామం వద్దకు చేరుకోగా నర్సారెడ్డిని కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో తూంకుంట నర్సారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గజ్వేల్ ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను తీసుకెళ్ళి పరిష్కరించేవిధంగా కెసిఆర్ కృషి చేయాలన్నారు. లేకుంటే గజ్వేల్ ఎమ్మెల్యే పదవికి అర్హులు కాదన్నారు. ప్రజా సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకానిపరిస్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. ఇప్పటికైనా మాజీ సిఎం చంద్రశేఖర్‌రావు అసెంబ్లీలో గజ్వేల్ సమస్యలపై గొంతు విప్పి మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్‌గౌడ్, నాంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డిని కలిసిన ప్రేమ్‌కుమార్

కెసిఆర్ అవినీతిపై ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలి

కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త): మాజీ సిఎం చంద్రశేఖర్‌రావు అవినీతి, అక్రమాలపై ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం సిద్దిపేట కలెక్టరేట్ నుండి ప్రారంభమైన పోరుబాట ర్యాలీ గవర్నర్ కార్యాలయం వరకు ఉంటుందన్నారు. ప్రజా సమస్యలు పట్టని, మల్లన్నసాగర్ నిర్వాసితులను నిండా ముంచిన కెసిఆర్‌కు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసి పోరుబాట పాదయాత్రను చేపట్టినట్లు స్పష్టం చేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తకుండా కెసిఆర్ తప్పించుకొని తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీలను ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దుతానన్న కెసిఆర్, హరీష్‌రావుల అక్రమాల ఫలితంగా అక్కడి ప్రజలు బొందపెట్టారన్నారు. కనీసం స్మశానవాటిక, ఖబ్రస్తాన్‌లను నిర్మించిన పాపాన పోలేదన్నారు. నిర్వాసితుల సమస్యలపై మాజీ మంత్రి హరీష్‌రావు సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారని, మరి వారి సమస్యలను అసెంబ్లీలో ఎందుకు చర్చించడంలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణం, పరిహారం చెల్లింపు, ప్లాట్ల కేటాయింపు, ఇండ్ల నిర్మాణాలలో అక్రమాలు బయటపడతాయనే భయంతోనే ముంపు బాధితుల సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నించడంలేదన్నారు. గజ్వేల్‌లో కమిషన్‌లు వచ్చే భవన నిర్మాణాలు తప్ప పేదలకు ప్రయోజనం చేకూరే పనులు ఏవీ లేవన్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కెటిఆర్, హరీష్‌రావులకు అహంకారం తగ్గలేదని, ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు స్పీకర్, గవర్నర్‌లను అసభ్య పదజాలంతో దూషించడం సిగ్గుచేటన్నారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా 15 నెలలుగా అందుబాటులో లేని కెసిఆర్ ఇప్పటి వరకు 58 లక్షల జీతభత్యాలు పొందినట్లు విమర్శించారు. ఇక్కడ సమస్యలు పరిష్కరించకుండా జీతభత్యాలు తీసుకోవడం ఏమిటని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి పేరిట 4, 5 శాతం వడ్డీకి ఎన్నో సంస్థలు అప్పులు ఇస్తుండగా కెసిఆర్ మాత్రం 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చి కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు దోచిపెట్టారన్నారు. గజ్వేల్ ప్రజలకు కెసిఆర్‌తో అవసరంలేదని, సోమవారం వరకు పోరుబాట పాదయాత్ర నిర్వహించి గవర్నర్‌ను కలిసి వారి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతిపత్రం అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంక్షరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సీనియర్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, మైనార్టీ నాయకులు అజ్గర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ అధ్యక్షుడు అజార్, జిల్లా మైనార్టీ మాజీ అధ్యక్షుడు సమీర్, అరుణ్‌కుమార్, యాదగిరి, కొడకండ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నర్సారెడ్డి

మాట్లాడుతున్న ఎంపిడివో రాంప్రసాద్

మహిళలు చట్టాలపై అవగహన ఉండాలి : ఎంపిడివో

కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త : మానవ అక్రమ రవాణా, లైగింక వ్యాపారం, సైబర్ నేరాలు, అక్రమ రవాణా తదిరత అంశాలపై మహిళాలకు గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో కొండపాక మహిళ సమైక్య అధ్వర్యంలో శుక్రవారం కొండపాక రైతు వేదికలో అవగహన కార్యక్రమం నిర్వహించిరు. ఈ సందర్భంగా కుకునూరుపల్లి ఎంపిడిఒ రాంప్రసాద్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మగ్దుంఅలీ మాట్లాడారు, సినిమా చూపిస్తు ప్రత్యక్షంగా అవగహన కల్పించారు. విఒఒబిలకు, విఒఎలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి టోల్ ఫ్రీ నెంబర్ 1093, బిఎన్ఎస్ చట్టాల గురించి మహిళ సంఘాల సభ్యులకు ఎ విధంగా వివరించాలో వివరంగా వివరించారు. ఈ సమావేశం మహిళ సమైఖ్య అధ్యక్షురాలు మమత అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సిసిలు, విఒఎలు, ఎంఎస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య సాగు నీటి సమస్యను పరిష్కరించిన సిఐ

లింగారెడ్డిపల్లి – ముంగాజిపల్లి గ్రామాల రైతులతో మాట్లాడుతున్న సిఐ లతీఫ్

రాయపోల్ మార్చి 21 ప్రభాతవార్త : రైతులు సాగునీటి విషయంలో గొడవలు పడకుండా సమరస్యంగా మాట్లాడుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని తొగుట సిఐ లతీఫ్ రైతులకు సూచించారు. రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రాంసాగర్ ఎల్లమ్మ చెరువులో నుండి ముంగాజిపల్లి గ్రామంలోని పంట చేనుల నుండి నీరు తీసుకెళ్తుంటే ముంగాజిపల్లి గ్రామ రైతులు తమ పంట పొలాలు పాడైపోతున్నాయని తమ పంట చేనులో నుండి నీరు వెళ్లనివ్వకపోవడంతో లింగారెడ్డిపల్లి – ముంగాజిపల్లి గ్రామాల రైతులు తరుచు గొడవలు పడుతుండడంతో తొగుట సిఐ లతీఫ్,రాయపోల్ ఎస్ఐ రఘుపతి లు ఇరు గ్రామాల రైతులతో పాటు ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సాగునీటి సమస్యను పరిష్కరించారు.

నర్సారెడ్డికి స్వాగతం పలికిన రాజాగౌడ్

నర్సారెడ్డికి స్వాగతం పలుకుతున్న రాజాగౌడ్

గజ్వేల్ టౌన్, మార్చి 21 (ప్రభాతవార్త): మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర శుక్రవారం రెండవ రోజు గజ్వేల్‌కు చేరుకోగా స్థానిక రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్ ఆధ్వర్యంలో నర్సారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, గౌడ సంఘం నాయకులు జంగం రమేష్‌గౌడ్, రేగొండగౌడ్, నక్క రాములు గౌడ్, బలరాంగౌడ్, పంజాల రాజుగౌడ్, జంగం వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చండి

గజ్వేల్, మార్చి 21 (ప్రభాతవార్త): గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మర్కంటి కనకయ్య, ఎక్కల దేవి కనకరాజు, డాకని బిక్షపతి, మన్నె వెంకటేష్, సాయిబాబా, కుర్రె మహేందర్‌రెడ్డి, ఎల్ల శ్రీనివాస్, విఠల్, మల్లేశంగౌడ్, తుమ్మ శ్రీనివాస్, డాక్టర్ రాజు, క్యాసారం కృష్ణ, ఉపేందర్, ప్రభు, షరీఫ్, యాకూబ్, బాల్‌రాజ్, సురేష్, రామచంద్రం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నర్సారెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

పోరుబాట పాదయాత్రకు ఘన స్వాగతం

కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త : గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తూంకుంటా నర్సారెడ్డి చేపట్టిన గజ్వేల్ పోరుబాట పాదయాత్ర కార్యక్రమం శనివారనికి రెండోరోజుకు చేరుకుంది. పాదయాత్ర కుకునూరుపల్లికి చేరుకొగా కుకునూరుపల్లి మండలం కాంగ్రెస్ కార్యకర్తలు కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ బొడపట్ల ఐలం శివ అధ్వర్యంలో పెద్ద ఎత్తున్న తరలివెళ్ళి స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు.

సాగునీరుల లేక ఎండుతున్న పంటలు : ప్రతాప్‌రెడ్డి

ఎండిపోయిన వరి పంటలను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

కొండపాక, మార్చి 21, ప్రభాతవార్త : ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను విస్మరించి, రైతులకు సాగు నీరు అందించలేక పంటలు ఎండిపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కొరుకంటి చందర్ అన్నారు. రామగుండం నుండి కుకునూరుపల్లి వరకు ఆయన అధ్వర్యంలో రైతులకు అందించాలని చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కొండపాక మండలంలోని దుద్దెడలో ఎండిపోయిన వరి పంట పోలాలను గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జీ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగు నీరులేక వందల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. పాదయాత్రలో వచ్చిన వినతిపత్రాలను, సమస్యలను మాజీ సిఎం కెసీఆర్‌కు వివరిస్తానన్నారు. అంతకుముందు పాదయాత్రకు కొండపాక, కుకునూరుపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు,

హరీష్ రావు చిత్రపటానికి క్షీరాభిషేకం

హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త: మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ ఫోన్ టాపింగ్ కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీమంత్రి హరీష్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం, మంగల్‌పేటలోని భవాని మందిర్‌వద్ద బోగ్ బండార్, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ ఫోన్ టాపింగ్ కేసును విచారించి హైకోర్టు కొట్టివేసిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని, మరొకసారి కాంగ్రెస్ తన నీచ బుద్ధిని మానుకొని ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజా పోరాటం ఆగదని తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు నగేష్, సత్యగామ మాజీ సర్పంచ్ వెంకన్న ముదిరాజ్, తుర్కపల్లి తండా సర్పంచ్ రవి, నారాయణఖేడ్ నియోజకవర్గ బీఆర్ఎస్వీ అధ్యక్షులు అంజాగౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు నరసింహులుయాదవ్, తాలూకా కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, జమ్మికుంట గ్రామ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అనంతసాగర్ మాజీ సర్పంచ్ సిద్దు, నారాయణఖేడ్ మండల యువత అధ్యక్షులు మచ్చందర్ ముదిరాజ్, తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, యువ నాయకులు శంకర్ పాల్గొన్నారు.

రూ. 61 వేలకు కొల్చారం తైబజార్ వేలంపాట

కొల్చారం, మార్చి 21 ప్రభాతవవార్త: కొల్చారం గ్రామ తైబజార్ వేలంపాటను గ్రామానికి చెందిన బ్యాగరి నగేష్ కైవసం చేసుకున్నట్లు కొల్చారం ఎంపీవో కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి అంజయ్యలు తెలిపారు. శుక్రవారం కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలంపాటను నిర్వహించారు. వేలంపాటలో పాల్గొని గ్రామానికి చెందిన బ్యాగారి నగేష్ 61 వేలకు తైబజార్‌ను దక్కించుకున్నారు.

తైబజార్ వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు అండగా బిఆర్ఆర్ ఫౌండేషన్

కొమురవెల్లి, మార్చి 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇటీవల గ్రామానికి వచ్చిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డికి గ్రామానికి చెందిన నాయకులు విద్యార్థుల రవాణా సమస్యను తెలపడంతో స్పందించిన రాజేందర్‌రెడ్డి విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు తన సొంత ఖర్చులతో రెండు ఆటోలను పెట్టి రవాణా సౌకర్యం కల్పించారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్‌రెడ్డికి విద్యార్తులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

సిద్దిపేట అర్బన్, మార్చి 21,ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సిద్దిపేట అర్బన్ మండల ఎంఈవో రాజా ప్రభాకర్‌రెడ్డి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కంటి మాపుతో బాధపడుతున్న విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహించి ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలు అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా,సుమిత్ర, శోభారాణి,మానస పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రత్తంగా ఉండాలి

బెజ్జంకి, మార్చి 21, ప్రభాతవార్త : అపరిచిత వ్యక్తుల పట్ల మహిళలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని ఎపిఎం నర్సయ్య, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్‌బేగ్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు, వివోఎలకు మానవుల అక్రమ రవాణా,సైబర్ అధారిత అక్రమాలపై ఒక రోజు శిక్షణ తరగతుల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతులు సోషల్ మీడియాపై అవగాహన కలిగి ఉండాలని తెలియని వ్యక్తులతో చాటింగ్, వీడియో కాల్స్‌కు దూరంగా ఉండాలని ప్రస్తుత పరిస్థితుల్లో వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, ఫెస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సంపత్‌రెడ్డి, సీసీలు, మండల సమైక్య అధ్యక్షురాలు మంజుల, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకంలో రెడ్డిలకు అవకాశం కల్పించాలి

బెజ్జంకి, మార్చి 21, ప్రభాతవార్త : ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలతో పాటు రెడ్డి సామాజిక వర్గంలోని పేద యువతకు అవకాశం కల్పించాలని రెడ్డి జెఎసి మండల అధ్యక్షులు ముక్కిస తిరుపతిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రెడ్డి సామాజిక వర్గంలోనూ ఆర్థికంగా వెనుకబడిన యువతీ,యువకులు ఉన్నారని వారి స్వయం ఉపాధికి ప్రభుత్వం తోడ్పాటును అందించాలన్నారు. రెడ్డి కార్పొరేషన్‌ను అమల్లోకి తీసుకవచ్చి అండగా నిలువాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో రెడ్డి జెఎసి నాయకులు లక్ష్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లింగారెడ్డి, కొండల్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సివి రామన్ పాఠశాలలో అటవీ దినోత్సవం

పాఠశాలలో అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

హుస్నాబాద్ రూరల్, మార్చి 21,ప్రభాతవార్త : అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియంపాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో వివిధ మొక్కలు నాటి రాఖీలు కట్టారు. ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నేటి మొక్కలే రేపు వృక్షాలై పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృదంతో పాటు తదితరులు ఉన్నారు.

పత్తి మిల్లులపై చర్యలు తీసుకోండి

కలెక్టరేట్‌లో వినతి పత్రం అందిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

హుస్నాబాద్ రూరల్, మార్చి 21, ప్రభాతవార్త : హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ఇటీవల జరిగిన అవినీతిలో భాగస్వామ్యం అయిన నాలుగు పత్తి మిల్లులు, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భారతీయ కిసాన్ సంగ్ ఇంచార్జీ కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, సిపిఎం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ గుగులోతు శివరాజ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు వ్యవహారంలో అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై 670 నఖిలీ టిఆర్‌లు సృష్టించి కోటి రూపాయలవరకు అవినీతికి పాల్పడ్డ విషయంలో మండల వ్యవసాయ అధిక

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాను కలిసిన అంజిరెడ్డి దంపతులు

జెపి నడ్డాను కలిసి ఎమ్మెల్సీ దంపతులు

రామచంద్రాపురం, మార్చి 21, ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన సి.అంజిరెడ్డి సతీమణి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు సి.గోదావరితో కలిసి జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జెపినడ్డాను మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకేను అందించి శాలువాతో సత్కరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి జెపి నడ్డాను కలుసుకుని జిల్లాలో పార్టీ పురోగతిపై చర్చించారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన అంజిరెడ్డిని ప్రత్యేకంగా జెపి నడ్డా అభినందించారు. కార్యక్రమంలో ఎంపిలు డికె అరుణ, కొండా విశ్వేశ్వరరెడ్డి, గొడం నగేష్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌లు ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : ఆశా వర్కర్లు

మునిపల్లి పిహెచ్‌సి ఎదుట ఆశావర్కర్లు ఆందోళన చేస్తున్న దృశ్యం

మునిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త: ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేస్తూ శుక్రవారం మునిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో సమ్మె చేసిన సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశాలకు పనిబారం తగ్గించి పారితోషికం లేని పనులు చేయించకూడదని సూచించారు. ప్రతి సంవత్సరం 20 రోజుల క్యాజువల్ సెలవులతో పాటు 6నెలల మెడికల్ సెలములు మంజూరు చేయాలని వివరించారు. ఏఎన్‌ఎం శిక్షణ పూర్తయిన వారికి ఏఎస్ పోస్టుల్లో వెయిటేజి ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ రవికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సంగీత, కనకమ్మ, రాచమ్మ, అనిత, విజయలక్ష్మి, మంజులలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులు చేస్తారా ?

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కమార్

పోలీసుల అదుపులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్

సదాశివపేట్, మార్చి 21, ప్రభాతవార్త: కార్మికుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాలకు తరలించడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి ప్రవీణ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ వెళ్లకుండా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించిన ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంభించిన విధానాలనే అవలంబిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో కార్మికుల గురించి పేర్కొన్న అంశాలను అమలు చేయాలని అడిగితే అరెస్టు చేయడం ఏమిటని మండిపడ్డారు. కార్మికుల సమస్యలను ప్రభత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో డివైఎఫ్‌ఐనాయకులు శ్రీకాంత్ ఉన్నారు.

మాజీ మంత్రిని కలిసిన బిఆర్‌ఎస్ నాయకులు

మాజీమంత్రి హరీష్‌రావును కలుసుకున్న ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నేతలు

జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త: ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి బయటపడిన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిలను శుక్రవారం బిఆర్‌ఎస్ నాయకులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుతో వెళ్లి కలుసుకున్నారు. మాజీ మంత్రులను కలిసినవారిలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాల బిఆర్‌ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, సంజీవరెడ్డి, యువ నాయకులు మిథున్‌రాజ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లిలోని విజిటర్ గ్యాలరీలో బిఆర్‌ఎస్ నాయకులు కూర్చుని హరీష్‌రావు ప్రసంగాన్ని వీక్షించారు.

ప్రశాంతంగా ప్రారంభమైన 10 పరీక్షలు

మనూర్, మార్చి 21, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం 10వ తరగతి వార్షికపరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మనూర్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం వద్ద ఎస్ఐ శంకరయ్య తన సిబ్బందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మనూర్ పరీక్ష కేంద్రంలో 180 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయినట్లు ఎంఈఓ శెట్కార్ రాజశేఖర్ తెలిపారు. తహసీల్దార్ వెంకటస్వామి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు.

కుప్పానగర్‌లో ఘనంగా రేణుక ఎల్లమ్మ జాతర

-ఆకట్టుకున్న ఎడ్ల బండ్ల ఊరేగింపు

ఝరాసంగం, మార్చి 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుప్పానగర్‌లో రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. రాత్రికి ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శనివారం ఎల్లమ్మ జీవిత చరిత్ర మూడవ భాగం ప్రదర్శించనున్నట్లు ఉత్సవ కమిటి బాధ్యులు పేర్కొన్నారు.

కుప్పానగర్‌లో రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల దృశ్యం

ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

నర్సాపూర్, మార్చి 21, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్ద చింతకుంటలోని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం, జీవ శాస్త్రీయ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అటవీ సంపదను రక్షించుకుందాం అనే నినాదంతో విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం వాలంటీర్లు అటవీ సంపద ప్రాముఖ్యతను వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వినూత్నంగా వృక్షాలను ఆలింగనం చేసుకొని మొక్కలు నాటుదాం అడవిని కాపాడుదాం అటవీ సంపదను రక్షిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ఇతర విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి వృక్ష సంపదను అటవీ సంపదను పెంచాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశయం మేరకు ఏక్ పేడ్ మాకే నామ్ పే అన్న నినాదంతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

అటవీ దినోత్సం సందర్భంగా వినూత్నంగా వృక్షాలను ఆలింగనం చేసుకుంటున్న విధ్యార్థులు తదితరులు

అనంతరం జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సురేష్ మాట్లా డుతూ నర్సాపూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో అధికంగా జీవ సంపద ఉందని అన్నారు. వృక్షశాస్త్ర అధ్యాపకురాలు రుక్మిణి మాట్లాడుతూ నర్సాపూర్ అడవిలో ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయని అవి భావితరాలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ అదెప్ప, మహేందర్, రాజు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాధా మల్లేష్‌గౌడ్

ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంతో దేశం అభివృద్ధి

బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాధామల్లేష్‌గౌడ్

నర్సాపూర్, మార్చి 21. ప్రభాతవార్త : ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని ప్రవేశపెట్టడంతో దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని ఎల్లంకి డిగ్రీ కళాశాలలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నికల విధానాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టారని అన్నారు. దీనివల్ల దేశమంతా ఒకేరోజు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. దీంతో ఎన్నికల వ్యయం తగ్గిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అశోక్‌కుమార్. బిజెపి ఓబీసీ నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో కాయకల్ప బృందం పరిశీలన

జోగిపేట, మార్చి 21, ప్రభాతవార్త: జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో వైద్య సదుపాయాలు, పారిశుధ్యం నిర్వహణపై శుక్రవారం కాయకల్ప బృందం సభ్యులు పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో తిరిగి ప్రతీ అంశాన్ని వారు పరిశీలించారు. ప్రధానంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి అక్కడ వారికి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. అలాగే వార్డులలో, టాయిలెట్స్‌ల లో, ఆసుపత్రి బయటి పరిసరాల్లో పారిశుద్ధ్యం నిర్వహణ తీరును పరిశీలించారు. సంక్రమణ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకోవటంతోపాటు, వైద్యసేవల గురించి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్‌లను పరిశీలించటంతోపాటు ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఇందులో కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ సురేష్, డాక్టర్ సాయికిరన్, సిస్టర్స్ రాధా, కృపాలిని, ఆసుపత్రి సూపరింటెండెంట్ సౌజన్య పాల్గొన్నారు.

కుల ధృవీకరణ పత్రాలు పొందొచ్చు

గిర్దావర్ మాధవరెడ్డి

నారాయణఖేడ్, మార్చి 21 ప్రభాతవార్త: సీఎన్‌డీ నెంబర్ ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు పొందొచ్చని నారాయణఖేడ్ రెవెన్యూ గిర్దావర్ మాధవరెడ్డి అన్నారు. కుల ధృవీకరణ పత్రంలో ఉండే సీఎన్‌డీ నెంబర్ ఆధారంగా ఎన్ని అయినా కుల ధృవీకరణ పత్రాలు తీసుకోవచ్చని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ప్రతీసారి కొత్త కుల ధృవీకరణ పత్రాల కోసం డబ్బులు వెచ్చించి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని, సీఎన్‌డీ నెంబర్ ప్రకారం మీ సేవా నుండి పత్రాలు పొందవచ్చని అన్నారు.

టేక్మాల్‌లో చెక్కుల పంపిణీ...

టేక్మాల్, మార్చి 21, ప్రభాతవార్త: మండలంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,శాదిముబరాక్, సిఎం రిలిఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. శుక్రవారం టేక్మాల్ రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని 25 లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. "తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ సహకారంతో పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు టేక్మాల్ మండలంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టేక్మాల్ మండలానికి చెక్కులు మంజూరు 25 లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తులసిరాం, పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్,మాజీ అధ్యక్షులు సుబేదార్ మానికిషన్,జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఆర్ఐ శ్రీకాంత్, మాజీ వైస్ ఎంపీపీలు మల్లారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బత్తుల కిషోర్, యన్‌యస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్, డైరెక్టర్లు నర్సింహారెడ్డి,పాపయ్య, రాజేష్‌గౌడ్, సంగమేశ్వర్,మాజీ సర్పంచ్ రామచందర్. సక్రు,మండల నాయకులు సాగర్, మానయ్య, నాగరాజు, సాయగౌడ్, మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువజన నాయకులున్నారు.

పచ్చని అడవిలో చిచ్చుపెట్టే డంపింగ్ యార్డు మాకొద్దు

నర్సాపూర్,మార్చి 21. ప్రభాతవార్త : నర్సాపూర్ పచ్చనిఅడవిలో చిచ్చు పెట్టే జిహెచ్ఎంసి డంపు యార్డ్ మాకొద్దని అఖిలపక్షం నాయకులు అన్నారు. డంపు యార్డ్ హటావో నర్సాపూర్ కో బచావో అన్న నినాదంతో నర్సాపూర్ అడవిలో నిర్మిస్తున్న డంపు యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్ అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారంతో 33వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షా శిబిరంలో అఖిలపక్షం నాయకులు మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్. బిజెపి సీనియర్ నాయకులు దిగంబర్‌రావు. బిజెపి మండల అధ్యక్షులు నీలి నగేష్ ఆధ్వర్యంలో బిజెపి రూరల్ కమిటీ సభ్యులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ ఆటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న జిహెచ్ఎంసి డంప్ యార్డును ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ డంపు యార్డ్ నిర్మాణంతో నర్సాపూర్ పచ్చని అడవులు నల్లవల్లి ప్యార నగర్ పరిసర గ్రామాలు కాలుష్యం కోరల్లో చిక్కుకొని కష్టాల పాలవుతారు అన్నారు. ఈ మేరకు డంపు యార్డును ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు గోడ రాజేందర్, దిగంబర్‌రావు,నీలి నాగేష్, సంజీవరెడ్డి, రాములు, నీలి రాజేష్, నాగేష్ గౌడ్, నాగరాజు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రిలేనిరాహార దీక్షలో పాల్గొన్న అఖిల పక్షం నాయకులు

వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

అంతరిక్ష పరిశోధన-సునీతా విలియమ్స్ పాత్రపై వ్యాసరచన పోటీలు

జోగిపేట, మార్చి 21, ప్రభాతవార్త: అంతరిక్ష పరిశోధనపై అవగాహన కల్పించే నిమిత్తం జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వ్యాసరచన పోటీ నిర్వహించారు. అంతరిక్ష పరిశోధనలో సునీతా విలియమ్స్ పాత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించి, అందులో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేశ్, డాక్టర్ పండరి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ శ్రీప్రియ, సి.హెచ్.ఆంజనేయులు, రవీందర్, ప్రభాకర్, మాధవి, రాజేశ్వరి, శివకుమార్, అధ్యాన ఎలె పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న షబ్బీర్ అలీ, ఎంపి, మాజీ మంత్రి

జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఇఫ్తార విందును ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్‌విందుకు మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్, సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, టిఎస్ ఐడిసి చైర్మన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్‌లు హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పి.నరసింహారెడ్డి, హనుమంతరావు పాటిల్, పి రామలింగారెడ్డి, మక్సుద్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంకాల్ సుభాష్, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, గుండంగారి తిరుపతి రెడ్డి, ఎంజి రాముల యాదవ్, ఎండి భాజామియా, కిషన పవర్, నరేష్‌గౌడ్, మీరు జావిద్ అలీ,అశోక్ అప్పారావు, ఏ భీమయ్యలు పాల్గొన్నారు.

నూతన ఎంపిడివోగా రఫీక్ ఉన్నీసా

కొల్చారం, మార్చి 21 ప్రభాతవవార్త: శుక్రవారం కొల్చారం నూతన ఎంపీడీవోగా రఫీక్ ఉన్నీసా బాధ్యతలు చేపట్టారు. చిన్నశంకరంపేట ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించి ఇక్కడికి బదలీపై ఎంపీడీవోగా రఫీక్ ఉన్నీసా వచ్చారు. ఇక్కడ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన కృష్ణవేణికి తిరిగి ఎంపీవోగా బాధ్యతలు అప్పచెప్పారు.

పిహెచ్‌సి ఎదుట ఆశ వర్కర్ల నిరసన

గుమ్మడిదల, మార్చి 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మండల వ్యాప్త ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కొద్దిరోజులుగా నిరసన కార్యక్రమాలలో భాగంగా ఆశవర్కర్‌ల జీతాలు పెంచాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్‌లు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి తాము చేస్తున్న కష్టానికి తగిన వేతనం ఇవ్వకుండా కాయ కష్టం చేపిస్తున్నారని వాపోయారు. గ్రామాలలో ఎవరికీ ఏ ఆపద వచ్చినా రాత్రి, పగలు తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు మండలంలోని అధికారులు ఎలాంటి పని చెప్పినా కాదనకుండా పని పూర్తి చేసి ఇవ్వాల్సిందే అన్నారు. అయినా కష్టానికి తగిన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మా పనితనాన్ని గుర్తించి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యమ్మ, నాగమణి, మరియా, జ్యోతి, సునీత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

మనోహరాబాద్, మార్చి 21 ప్రభాతవార్త:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, వీఎస్‌టీ ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం, మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో కొండాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిబిరాన్ని మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి ప్రారంభించారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందించడం పట్ల ఎంపీడీవో హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఉప వైద్యాధికారి జ్ఞానేశ్వర్, మనోహరాబాద్ తాహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సిహెచ్ఓ బాల నరసయ్య, వీఎస్‌టీ కంపెనీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ గోపికృష్ణ తదితరులు వైద్య శిబిరాన్ని సందర్శించారు. మల్లారెడ్డి హాస్పిటల్ ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి చేరుకొని ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించింది. అంతేకాకుండా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య పరీక్షల్లో సుమారు 170 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వారిలో డాక్టర్లు మణికంఠ, ఖ్యాతి, సంజన,రాకేష్ దంతపరీక్షలు నిర్వహించారు. సాయికిరణ్, యశస్వినిలు నరాలకు సంబంధించిన కీళ్ల నొప్పులు, దగ్గు, దమ్ము రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డీజీ. శ్రీనివాస శర్మ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్‌రావు, దేమే యాదగిరి, మద్దెల సత్యనారాయణ, సభ్యులు తోట శ్రీనివాస్ గుప్తా, వి. సతీష్ రావుతో పాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

వనంపల్లిలో అలంకారప్రాయంగా వాటర్ ట్యాంక్

వనంపల్లిలో తాగునీటికి కటకట

ఝరాసంగం, మార్చి 21, ప్రభాతవార్త: మండల పరిధిలోని వనంపల్లిలో తాగునీటికి కటకట నెలకొంది. ఎండలు మండిపోతుండగా తాగునీరు అందుబాటులో లేక ప్రజలు గొంతులను తడార్చుకునేందుకు పాట్లు పాడాల్సి వస్తోంది. గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం బోరులో నీరు అడుగంటడంతో తాగునీటి సమస్య నెలకొందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని 2 బోర్ల నుంచి గంట పాటు కూడా నీరు అందడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరఫరా కాకపోవడం, రెండు బోర్లలో నీరు అడగంటడంతో గ్రామంలోని వాటర్‌ట్యాంక్ అలంకారప్రాయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి నిత్యం ప్రజలకు సరిపడా తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రైతులు 24వ తేదీవరకు రాయితీపై

వ్యవసాయ పరికరాలు పొందవచ్చు : అధికారులు

కంగ్టి/మనూర్/సిర్గాపూర్, మార్చి 21, ప్రభాతవార్త: 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించేందుకు రైతుల నుంచి ఈ నెల 24వ తారీఖు వరకు అందించాలని కంగ్టి, మనూర్, సిర్గాపూర్ మండలాల వ్యవసాయ అధికారులు వి.హరీష్‌పవార్, మహేష్‌చౌహాన్, హరికృష్ణ పేర్కొన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం...పట్టా పాసు పుస్తకం ఉన్న ఎస్‌సి, ఎస్టీ, జనరల్ మహిళా రైతులు మాత్రమే రాయితీపై పరికరాలు పొందవచ్చన్నారు. ఎస్‌సి, ఎస్టీ రైతులకు 50శాతం రాయితీ, జనరల్ మహిళలకు 40 శాతం రాయితీపై పరికరాలు అందుకోవచ్చన్నారు. లక్ష రూపాయల లోపు పరికరాలు అందుకునేందుకు రైతులకు కనీసం ఒక ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉండాలన్నారు. ఈనెల 24వ తేదీవరకు రైతులు చేసుకున్న దరఖాస్తులను మండల స్థాయి కమిటీ సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. కమిటీ కన్వీనర్‌గా మండల వ్యవసాయ అధికారి, సభ్యులుగా తహసీల్దార్, ఎంపిడిఓలు వ్యవహరిస్తారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు.

18 మందికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

మునిపల్లి, మార్చి 21, ప్రభాతవార్త: ఆయా ఆసుపత్రుల్లో చికిత్స అందుకుని సిఎంఆర్‌ఎఫ్ పథకంలో ధరఖాస్తులు చేసుకున్న మండలంలోని 18 మంది లబ్ధిదారులకు 7లక్షల 15వేల రూపాయల ఎల్‌ఓసిలను శుక్రవారం మునిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఎల్‌ఓసిలు మంజూరయ్యేలా సహకరించిన మంత్రి దామోదర్‌కు సుధాకర్‌రెడ్డి కాంగెస్ నాయకులు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటోందని సుధాకర్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరిచందన్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్ పిల్లోడి,, నాయకులు సంగమేశ్వర్, పైతర మల్లన్న, వీరన్న, మాజీ సొసైటీ చైర్మన్ విజయ్‌కుమార్,నాయకులు విఠల్‌రెడ్డి, మహేష్, వెంకట్, పాండు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంతో అప్రమత్తంగా ఉండాలి

-డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

జహీరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:

ఎండాకాలంలో తరూ అగ్ని ప్రమాదాలు జర